# జర్నలిస్టులకు ఇళ్లు నిర్మించి ఇస్తా మంత్రి నారాయణ హామీ

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** నెల్లూరు నగరంలో పని చేస్తున్నా జర్నలిస్టులకు సిటీ పరిధిలోనే అత్యధిక వసతులతో ఇళ్లను నిర్మించి ఇస్తానని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగురు నారాయణ హామి ఇచ్చారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మంత్రి నారాయణను జర్నలిస్టు నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రి నారాయణ స్పందిస్తూ మార్చి 2025 లోపే నెల్లూరు సిటి పరిధిలోనే స్థలసేకరణ చేసి అత్యధిక వసతులతో గ్రేటర్ కమ్యూనిటీ లెవల్ లో ఇళ్లను నిర్మించి ఇస్తానని హామి ఇచ్చారు.దీంతో జర్నలిస్టు సంఘం నాయకులు ఐ మల్లికార్జున్, శ్రవణ్ సురేష్ మహబూబ్ బాధతో పాటు పలువురు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.


# విశాలాంధ్ర

## శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శనివారం 7, డిసెంబరు -2024 4 పేజీలు


## వైకాపా ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు
### విచారణ జరిపిస్తాం: ఎమ్మెల్యే సోమిరెడ్డి

**విశాలాంధ్ర -మనుబోలు:** గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు పుట్ట జరిగిందని అధికారులు చే విచారణ జరిపిస్తామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మనుబోలు రెవెన్యూ సదస్సు ప్రారంభ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రీసర్వే పేరుతో భారీగా తప్పిదాలు జరిగాయిన్నారు.రైతులు కోరకుండానే వందల కోట్లతో సర్వే చేపట్టి భూముల విస్తీర్ణాలను మార్చేశారు,పట్టాదారుల పేర్లనూ గందరగోళం చేశారు. ఆ సమస్యల పరిష్కారానికి గత నెల 14వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ఫ్రీహోల్డ్, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతోనూ వైసీపీ ప్రభుత్వంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. పేదలను మోసం చేసి భూములను హస్తగతం చేసుకున్నారు.కొమ్మలపూడిలో పేదలకు సంబంధించి రికార్డులను మార్చేసి ఆక్రమించుకున్నారు. పెద్దరెడ్డి బంధువుల పెత్తనంలో ఉండిన మరుపూరులో ప్రభుత్వ భూములను

2

## ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం
### మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్‌ల ఉద్ఘాటన

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** ప్రజల ఆస్తికి భద్రత, రక్షణ కల్పించడమే లక్ష్యంగా భూసమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను ప్రారంభించినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.శుక్రవారం నెల్లూరు నగరంలోని 11వ వార్డు ఎన్టీఆర్ నగర్ వార్డు సచివాలయంలో రెవెన్యూ సదస్సును మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తూ క్షేత్ర స్థాయిలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు డిసెంబరు 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు మంత్రి చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గత ప్రభుత్వం ప్రజల ఆస్తులను దోచుకునేందుకు తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దుచేసి తమ ప్రభుత్వం నూతన చట్టం ల్యాండ్ గ్రాబింగ్-2024ను అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ప్రకారం ఎవరైనా ఇతరుల భూములను, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నాన్‌బెయిలబుల్ కింద పది నుంచి 14 సంవత్సరాల వరకు జైలు శిక్ష, భూమి విలువను చెల్లించేలా నిబంధనలు పొందుపరిచినట్లు మంత్రి స్పష్టం చేశారు. సామాన్యులను భయభ్రాంతులకు గురి చేస్తూ.. గత ప్రభుత్వ పాలకులు వేల ఎకరాల భూములను కబ్జా చేశారని విమర్శించారు.. గ్రామీణ ప్రాంతాల దగ్గర నుంచి పట్టణ ప్రాంతాల దాకాకోట్ల విలువ చేసే భూములను వారు హస్తగతం చేసుకున్నారని మండిపడ్డారు. రెవెన్యూ శాఖలో ఉండే లోపాలను సరిదిద్ది.. నిజమైన అర్హుడుకే న్యాయం చేసేలా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రజల ఆస్తిని కాపాడేందుకే సీఎం చంద్రబాబు ఈనిర్ణయం తీసుకున్నారని

2

## విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ స్థాయి అంతర్ కళాశాలల గేమ్స్ టోర్నమెంట్ ప్రారంభం

**విశాలాంధ్ర -కావలి :**స్థానిక డి.ఆర్. క్రీడా మైదానం, జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ స్థాయి అంతర్ కళాశాలల ఆటల పోటీలు 2024- 25 విద్యా సంవత్సరానికి శుక్రవారం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ వి. సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. వారు ప్రసంగిస్తూ, జవహర్ భారతి కళాశాల క్రీడా మైదానం కొన్ని వందల మంది క్రీడాకారులను తయారు చేసిందని, విశ్వవిద్యాలయ స్థాయి, రాష్ట్రస్థాయి, దక్షిణ భారత దేశ స్థాయి క్రీడా పోటీలు ఎన్నో జరిగాయని వివరించారు. ముఖ్యఅతిథిగా కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. వంశీకృష్ణ పాల్గొని జాతీయ జెండా వందనం చేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, క్రీడలలో గెలుపు ఓటములు సర్వసాధారణమని, ఓడిపోయినప్పుడు దాని తాలూకు ఆనవాళ్ళ నుండి ఎంత త్వరగా బయట పడి, మరల విజయం వైపుకు ప్రయాణం సాగించే దాని మీద క్రీడాకారుని ఆత్మవిశ్వాసం ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. విశిష్ట అతిథి అయిన విశ్వోదయ రెక్టర్ డి. వినయకుమార్ రెడ్డి ప్రసంగిస్తూ, ఒక జట్టులో నిబం ధనలకు లోబడి

2

## జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ : కలెక్టర్ ఆనంద్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్ లో పర్యాటక రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక, దేవాదాయ, అటవీశాఖ పరిధిలోని దర్శనీయ ప్రదేశాల పూర్తి సమాచారాన్ని ఆన్లైన్లో వికీపీడియాలో అప్లోడ్ చేయాలని సూచించారు. నెల్లూరు జిల్లాలో టూరిజం అడ్వెంచర్ స్పోర్ట్స్, రోప్ వే ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. మన జిల్లాలో ప్రాముఖ్యమైన , బారాషహీద్ దర్గా, సైన్స్ మ్యూజియం, చిల్డ్రన్స్ పార్క్, నగరవనం వంటి చారిత్రాత్మక, పర్యాటక ప్రదేశాలను విద్యార్థులందరూ సందర్శించేందుకు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ప్రదేశాల్లో ఏవైనా పనులు పెండింగ్లో ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్ తరాలకు పర్యాటక రంగం గొప్పతనం తెలిసేలా జిల్లాలోని చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రదేశాల ప్రాధాన్యత తెలిసేలా డాక్యుమెంట్లను తయారుచేసి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ చెప్పారు. సోమశిల ఫారెస్ట్ భూములలో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఉదయగిరి దుర్గం వద్ద రోడ్ల అభివృద్ధికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన అనుమతులు మంజూరు చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఆర్కియాలజీ శాఖ పరిధిలో జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని సూచించారు. పెంచలకోన, బారాషహీద్ దర్గా, పల్లిపాడు ప్రాంతాల అభివృద్ధికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ లు తయారు చేయాలని ఆదేశించారు. నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు నరసింహ కొండ ,జొన్నవాడ రోప్ వే,అడ్వెంచర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు భూములను గుర్తించాలని చెప్పారు. టూరిజం, ఎండోమెంట్, ఫారెస్ట్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలోపర్యాటక రంగఅభివృద్ధితీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఏపీ టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్,డీఎం టూరిజం శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి మహబూబ్ బాషా, డిపిఓశ్రీధర్ రెడ్డి ,డిఈఓ బాలాజీ రావు,సోమశిల ఎస్ఈ వెంకట రమణా రెడ్డి,ఎండోమెంట్స్,ఇరిగేషన్,టూరిజం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖకు వెన్నెముకలాంటిది హోంగార్డ్స్ ఆర్గనైజేషన్
### 62వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఎస్పీ కృష్ణకాంత్ వక్కాణింపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: పోలీసు శాఖకు వెన్నెముకలాంటిది హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ అని నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పేర్కొన్నారు.62వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి పోలీసువందనంస్వీకరించి, హెూంగార్డ్స్ అందరికి శుభాకాంక్షలు తెలిపిన యస్పి హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ పోలీసు శాఖకు వెన్నెముక వలే నిలచి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్నది.పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న మీ దాతృత్వ సేవలుప్రశంసనీయం. శాంతి భద్రతల పరిరక్షణ, నేరనియంత్రణ, తుఫాన్ విపత్తు సమయంలో హెూంగార్డుల సహకారం, ప్రజలకు చేసిన సేవలకు హృదయ పూర్వక అభినందనలు.హెూంగార్డ్స్ కు పోలీస్ క్యాంటీన్ లో సరుకులు తీసుకునేలా, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ లో క్వాలిఫై అయిన వారికి ఈవెంట్స్ ప్రాక్టీస్‌కు అవకాశం, పోలీస్ హాస్పిటల్ లో ఉచిత వైద్యం, పిల్లల కాలేజ్ సీట్ల కేటాయింపులోనూ అవకాశం కల్పిస్తున్నట్లువెల్లడిచారు.హెూంగార్డుల సంక్షేమంలో భాగంగా వారికి శాఖాపరమైన సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు అమలు పరుస్తున్నాం.శుక్రవారం నిర్వహించే మెన్ గ్రీవెన్స్ ను వినియోగించుకోవాలని, ఎటువంటి సమస్యనైన నా దృష్టికి తీసుకురండిమీకు తోడుగా ఉంటా,మీ పిల్లలను బాగా చదివించాలని, వారు ఉన్నతస్థాయికి చేరుకునేలా లక్ష్యంగా పెట్టుకోవాలని ఎస్‌పి సూచనచేశారు.నీతి,నిజాయితీ,అంకిత భావంతో పనిచేస్తూ హోంగార్డ్ వ్యవస్థకు పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి. పోలీసులతో సమానంగా డ్రైవర్లు,ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,నేరాల నియంత్రణ,కంప్యూటర్ ఆపరేటింగ్ ఇలా చాలా రకాల విధుల్లో హెూంగార్డుల పాత్ర కీలకం.జిల్లాలో మొత్తం మహిళలతో కలిపి701 మంది హెూం గార్డులు ప్రధానవిభాగాలలోవిధులు నిర్వహిస్తున్నారు. వరదలు, రొట్టెల పండుగ,వినాయకచవితి,తిరుమల బ్రహ్మోత్సవాలు, విజయవాడ బ్రహ్మోత్సవాలు, విఐపీ బందోబస్తు లను ఎంతోక్రమ శిక్షణతో నిర్వహించి, జిల్లాకుమంచిపేరు తీసుకొచ్చారు. హెూంగార్డుల సమస్యలన్నింటినీ సమగ్రంగావిని,సాధ్యాసాధ్యాలను బట్టి త్వరితగతిన పరిష్కారం చూపుతామని హామీఇచ్చారు. హెూం గార్డ్ వ్యవస్థ 1946 లోనే ప్రారంభం అయ్యిందని,ఆ తర్వాత 1963 వ సంవత్సరంలో డిసెంబర్ 6వ తేదీనఈవ్యవస్థబాధ్యతాయుతమైన పౌరులు సమాజానికి స్వచ్ఛంధ సేవ చేయుట కొరకు పురుడు పోసుకుంది. ఈ హెూంగార్డ్ వ్యవస్థ స్వచ్ఛంధ సేవ దృక్పథంతో ఏర్పడినది.అతి తక్కువ కాలంలో కంపెన్సేషన్ అపాయింట్ మెంట్స్3 నెలల వ్యవధిలో ఇచ్చిన యస్పికి ప్రత్యేక ధన్యవాదాలు అడిగిన వెంటనే పోలీస్ క్యాంటీన్,ఈవెంట్స్ ప్రాక్టీస్కు అవకాశాలు కల్పించి, పోలీస్ శాఖ చేపట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలలో పోలీసులతో సమానంగా తమకు స్థానం కల్పించిన యస్పికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన హెూంగార్డ్స్.అనంతరం ఈ సంవత్సర

2

## ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలను నెల రోజుల్లోనే అధికారులు పరిష్కరిస్తారన్నారు.. ప్రజా సమస్యల పరిష్కరించే విధంగా చట్టాన్ని తీసుకొచ్చిన ముఖ్య మంత్రి కి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అనంతరం మంత్రి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వీల్కెనంత త్వరగా భూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం అర్జీల ఆన్‌ల్కెన్ నమోదు ప్రక్రియను మంత్రి, కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.

## ప్రజల ముంగిటకే రెవెన్యూ యంత్రాంగం : కలెక్టర్ ఆనంద్

ప్రజల ముంగిటకే రెవెన్యూ యంత్రాంగం కదిలివచ్చి భూసమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడమే రెవెన్యూ సదస్సుల ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఆనంద్ చెప్పారు. రెవెన్యూ గ్రామసభలో కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబరు 6 నుంచి జనవరి 8వ తేదీ వరకు ప్రతి గ్రామంలో షెడ్యూలు ప్రకారం గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ఆ గ్రామానికి సంబంధించి అన్ని పూర్తి రికార్డులను గ్రామసభ జరిగే రోజున గ్రామానికి తీసుకెళ్లి ప్రజల సమక్షంలోనే వారి భూ సమస్యలను ఆన్‌ల్కెన్‌లో నమోదు చేయనున్నట్లు చెప్పారు. అప్పటికప్పుడు పరిష్కారమయ్యే సమస్యలను గ్రామసభల్లోనే పరిష్కరిస్తామని, పేర్లు, వారసత్వం, మ్యూటేషన్ వంటి సమస్యలను రెవెన్యూ రికార్డులను పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ చెప్పారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రైస్ కార్డులు మొదలగు అంశాలను కూడానమోదు చేసుకునిపరిష్కరిస్తామన్నారు. జిల్లాలో 300 గ్రామాల్లో రీసర్వే గ్రామసభలు ఇప్పటికే నిర్వహించి అర్జీలు స్వీకరించామని, సుమారు 8వేలకు పైగా అర్జీలు ఈ రీసర్వే సభల్లో రాగా ఇప్పటికి 1500 పైగా అర్జీలు పరిష్కరించినట్లు చెప్పారు. రీసర్వే జరగని 400కు పైగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలపై అర్జీలు స్వీకరించేందుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అనంతరం రీసర్వే జరిగిన గ్రామాల్లో కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ప్రజలందరూ కూడా ఈ రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, ఆర్డిఓ అనూష, తాసిల్దార్ షఫీమాలిక్, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖకు వెన్నెముకలాంటిది హోంగార్డ్స్ ఆర్గనైజేషన్

(మొదటి పేజీ తరువాయి)

కాలంలో పలు విభాగాలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 29 మంది హోంగార్డులకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించిన యస్పి. తదుపరి ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నుండికేవిఆర్ పెట్రోల్ బంక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅడిషనల్ ఎస్పి.(అడ్మిన్) సౌజన్య,అడిషనల్యస్పి(ఏఆర్)మునిరాజ,డిఎస్పీ ,ఎస్ బి శ్రీనివాస రావు, నెల్లూరు టౌన్ డీస్పీశ్రీనివాస రెడ్డి, నెల్లూరురూరల్డిఎస్పీజి.శ్రీనివాసరావు, డీటీసిడిఎస్పీగిరిధర్ రావు, ఆర్ఐ (హోమ్ గార్డ్) పాల్ రాజ్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, జిల్లా పోలీస్ అసోయేషన్ ప్రెసిడెంట్ యంప్రసాద్,చిన్న బజార్,నవాబ్ పేట,పీసీఆర్ సీఐలు,ఆర్ఐ అడ్మిన్,వెల్ఫేర్,ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు,హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

(మొదటి పేజీ తరువాయి)

కోటీశ్వరుల పేర్లతో ఎక్కించుకున్నారు. ఇన్ కం ట్యాక్స్ కట్టే వారికి 60 ఎకరాల ప్రభుత్వ భూములను అప్పగించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఘోరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును సీఎం చంద్రబాబు నాయుడు ఒక్క కలం పోటుతో రద్దు చేశారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో ప్రతి గ్రామంలో రెవెన్యూ పరమైన సమస్యలు పేరుకుపోయాయనిఅన్నారు. అందుకే ఇప్పుడు మా ప్రభుత్వం మీ భూమి%-%మీ హక్కు పేరుతో మరో విడత రెవెన్యూ సదస్సులు చేపట్టిందనితెలిపారు. అధికారులు ప్రతి ఊరికి వచ్చి సమస్యల పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. ప్రతి సమస్యను ఆన్ లైన్‌లో నమోదు చేసి సకాలంలో పరిష్కరించ బోతున్నారుమనుబోలు మండలానికి సంబంధించి రీసర్వే గ్రామ సభల్లో అధికారుల దృష్టికి 487 సమస్యలు రాగా, ఇప్పటికే 396 పరిష్కరించారని వైసీపీ ప్రభుత్వంలో పెద్దరెడ్డి చెప్పిందే చట్టం..ఆయన లెఫ్ట్, రైటులు చెప్పిందే న్యాయం. దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. వారు చెప్పినట్టు విని అడ్డగోలుగా రికార్డులు మార్చిన అధికారులు సస్పెన్షన్ వేటుకు గురై ఫలితం అనుభవి స్తున్నారన్నారు. అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలను విని పరిష్కరిస్తున్నారు. సమస్యల పరిష్కారంలో ఎక్కడా రాజకీయం వద్దు. అన్యాయానికి గురైన ప్రతి రైతుకు రాజకీయాలకు అతీతంగా న్యాయం జరగాలిన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుబ్బారెడ్డి తాహసిల్దార్ సిహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో జలజాక్షి వీఆర్వో నాగార్జున రెడ్డి, శ్రీనివాసులు పంచాయతీ సెక్రెటరీ గరుడయ్య సచివాలయం సిబ్బంది నాయకులు మాజీ ఎంపీపీ రామిరెడ్డి, తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, కిరణ్ కుమార్, అమీర్ బాషా,వేణు రెడ్డి, సుధాకర్ రెడ్డి, అంకయ్య గౌడ్, చల్లగిరి ప్రసాద్, రమేష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, జితేంద్ర, అన్ని శాఖ అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు. సీఐ శివరామ కృష్ణారెడ్డి, ఆధ్వర్యంలో ఎస్సై రాకేష్, సూచనలతో ఏ ఎస్ ఐ రవిచంద్ర, సిబ్బంది, రమేష్, ముఖేష్, ఎమ్మెల్యేకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అంబేద్కర్ 68వ వర్ధంతికి నివాళి

**విశాలాంధ్ర - నెల్లూరు టౌన్** :నెల్లూరులో ఆల్ ఇండియా ఫార్వర్డ్బ్లాక్ జిల్లా కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రమాటానికి పూలమాలనేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కన్వీనర్ పాశం నరసింహారావు కో కన్వీనర్ పి లీలా మోహన్, ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ కరీముల్లా భవాని స్వామి సాంబ హైకోర్టు న్యాయవాది చింతకుంట శ్రీనివాసులు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాడు -నేడు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

**విశాలాంధ్ర -మనుబోలు** : మనుబోలు హైస్కూల్లో గత ప్రభుత్వంలో చేపట్టిన నాడు నేడు పనులను శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు -నేడు పథకంలో రూ.73 లక్షలతో పనులు చేసినట్లు ఆనాటి మంత్రి కాకాణి శిలాఫలకం వేసుకున్నాడని ఇప్పుడు ఏ గదిలోకి వెళ్లినా పైకి చూస్తే శ్లాబు కమ్మలు బయటకు కనిపిస్తున్నాయి..పెచ్చులూడి పడుతు న్నాయిన్నారు. తూతూ మంత్రంగా పనులు చేసి బిల్లులు చేసుకున్నారు...కనీసం ప్లాస్టరింగ్ చేయకుండా అతుకులు వేశారన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో 260 మంది విద్యార్థినులుంటే మూడు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయిని,నాబార్డు ఫండ్ తో చేపట్టిన పనులు పూర్తి చేయకుండా మరుగుదొడ్ల నిర్మాణాలను పెండింగ్ పెట్టారనిఅన్నారు. రూ.30 వేలు ఖర్చు పెడితే మరిన్ని మరుగుదొడ్లు అందుబాటులోకి వస్తాయని ఉపాధ్యాయులు తెలిపారు..ఆ నిధులు నేనే ఇచ్చి పనులు పూర్తి చేయిస్తాను అనిఅన్నారు. నాడు నేడు పనుల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపిస్తామన్నారు. చిన్న పిల్లలు చదువునే స్కూళ్ల విషయంలోనూ దోపిడీకి పాల్పడటం దుర్మార్గంమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు బండికట్టు రవీంద్రబాబు, కోఆప్షన్ సభ్యులు రావుల జితేంద్ర గౌడ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కే. డేవిడ్, బాలికల ప్రధాన ఉపాధ్యాయురాలు వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాలల గేమ్స్ టోర్నమెంట్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఆడుటవలన క్రీడాకారులలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సానుకూల దృక్పథం అలవడుతాయని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సుబ్రహ్మణ్యం నాయు డు వివిధ కళాశాల నుండి పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ, విద్యార్థికి చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యమని తెలియజేశారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ స్థాయి అంతర్ కళాశాల క్రీడా పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ అయిన డా. పి. ప్రసాద్ రెడ్డి తన వార్షిక నివేదికను సమర్పించారు. యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా.సి హెచ్. వెంకట్రాయలు, యూనివర్సిటీ అథ్లెటిక్ మీట్ పరిశీలకులు డా. ఏ. ప్రవీణ్ కుమార్ గార్లు పాల్గొన్నారు. విశ్వ విద్యాలయ పరిధిలోని 15 కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. జవహర్ భారతి మాజీ ఫిజికల్ డైరెక్టర్ వై. కోటేశ్వరమ్మ, మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్. కె. రాజగోపాల్ రెడ్డి, రిటైర్డ్ హిందీ అధ్యాపకులు పి. భాస్కరరావు, క్రీడా సహాయకులు మణికంఠ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## కేంద్రమంత్రిని కలిసిన ఎంపీ వేమిరెడ్డి

**విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు.. కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో కేంద్రమంత్రిని కలిసి ఆయన్ను శాలువాతో సత్కరించారు. అనంతరం కేంద్రమంత్రితో భేటీ అయి వివిధ అంశాలపై వారితో చర్చించారు.

## అరుణమ్మకు కాకాణి ఘన నివాళి

**విశాలాంధ్ర -మనుబోలు:** వైసీపీ నాయకులు విశ్రాంతి ఉపాధ్యాయుడు బాలకృష్ణారెడ్డి సతీమణి అరుణమ్మకి ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, స్థానిక మనుబోలు కోదండ రామపురం లోని వైసీపీ నాయకులు విశాంత్ర ఉపాధ్యాయుడు పల్లం రెడ్డి బాల కృష్ణారెడ్డి సతీమణి, ఎంపీడీవో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ పల్లం రెడ్డి హరిహర రెడ్డి తల్లి అరుణమ్మ మృతి చెందడంతో శుక్రవారం పార్థీవదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి, నివాళులర్పించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆయన వెంట వైకాపా మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ గౌడ్ సాయి మోహన్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి, పార్థు, తుపాకుల గిరి, తదితరులు ఉన్నారు.

## బీసీ కాలనీలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**విశాలాంధ్ర-ఉదయగిరి** : పట్టణంలోని బీసీ కాలనీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం జరిగింది స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి సూచనలతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మట్ల రామయ్య లక్ష్మయ్య తెలిపారు కాలనీకి చెందిన 100 మంది సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ప్రతి కార్యకర్తకు శ్రీరామరక్ష అని అన్నారు మహిళలు ఎక్కువగా సభ్యత్వం తీసుకోవ డం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఎమ్మెల్యే ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి నివాళి

**విశాలాంధ్ర-కావలి** :నెల్లూరు జిల్లా కావలి పట్టణం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో టిడిపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన రైల్వేట్రేడ్ యూనియన్ ఎన్నికలు

**విశాలాంధ్ర - బిట్రగుంట:** దేశవ్యాప్తంగాగత మూడురోజులుగా నిర్వహిస్తున్న రైల్వే ట్రేడ్ యూనియన్ ఎన్నికలుశుక్రవారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఈనెల నాలుగు ఐదు ఆరు తేదీలలో బిట్రగుంట రైల్వే స్టేషన్‌లోని క్రూబుకింగ్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలలో 848 ఓట్లకు గాను 722 ఓట్లు పోలయ్యాయి. పోలైనఓట్లలో 30 శాతం ఓట్లుసాధించిన రైల్వే కార్మిక సంఘానికి రెండు సంవత్సరాలపాటు కేంద్ర ప్రభుత్వంరికగ్నైజేషన్ లభించనుంది. ఎన్నికలు జరిగినమూడురోజులు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, ప్రభుత్వ రైల్వే పోలీస్, బిట్రగుంటపోలీస్ స్టేషన్ అధికారులు వారివారిసిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయడంపట్ల రైల్వే సంఘనాయకులు హర్షంవ్యక్తంచేశారు.

# ఆదిమూర్తి పురం గ్రామంలో గ్రామ సభ

**విశాలాంధ్ర-కొండాపురం :** మండలంలోని ఆదిమూర్తిపురంలో ఎంపీపీ స్కూల్ దగ్గర రెవిన్యూ భూసమస్యలు ప్రరిస్కరించటం కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనలు మేరకు గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధికసంఖ్యలో రైతులు పాల్గొని మండల మాజీ తెలుగు యువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసరావు సమక్షంలో తాసిల్దార్ కి అర్జీలు ఇచ్చి సమస్యలు త్వరత్వరిగా పరిష్కరించేలా చర్యలు జరుగుతున్నాయన్నారు.జె. శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను ఏనాడూ పట్టించుకొన పాపాన పోలేదు.. రైతులు అధికారుల చుట్టూ చెప్పులు అరిగేటట్టు తిరిగినా ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదు అని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల దగ్గరికే అధికారులను పంపించి సమస్యలు పరిష్కరిస్తుంది అని మాట్లాడటం జరిగింది, కావున మండలం లోని రైతు లు అందరు ఈ గ్రామసభలు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

## రెవెన్యూసదస్సులనుసద్వినియోగంచేసుకోండి- తాసిల్దార్ సురేష్ బాబు

**విశాలాంధ్ర- బిట్రగుంట:** కూటమి ప్రభుత్వంఅధికారంలోనికివచ్చిన వెంటనే ప్రజాఆస్తుల పరిరక్షణలో భాగంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేయడంతో పాటు" మీభూమి మీహక్కు" అనే నినాదంతో ప్రజల భూములకురక్షణకల్పించేలా ల్యాండ్ గ్రాఫింగ్ యాక్ట్ 2024ను ప్రవేశపెట్టారు. దానికి కొనసాగింపుగా ఈనెల 6నుండి 24 వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన గ్రామరెవెన్యూసదస్సులు శుక్రవారం బోగోలు మండలం బిట్రగుంటలో మొదలయ్యాయి. గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలపై అర్జీలుస్వీకరించి అన్నిఅర్జీలు ఆర్‌టిజిఎస్ పోర్టల్‌లో నమోదుచేసి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించడం జరుగుతుందని తాసిల్దార్ మలిశెట్టి సురేష్ బాబు తెలిపాడు. గ్రామసభలలో తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండలసర్వేయర్, గ్రామరెవెన్యూ అధికారులు, అటవీ, దేవాదాయ, వక్ఫ్ బోర్డ్ అధికారుల బృందంపాల్గొంటుందని, ఈనెల 6 బిట్రగుంట, 7కోవురుపల్లి, 10 బోగోలు, 11 జువ్వలదిన్నె, 12 అల్లిమడుగు, 13 ఎస్.వి పాలెం, 17 మల్లాయపాలెం, 18 సాంబశివాపురం, 19 తాళ్లూరు, 20ముంగమూరు, 21 జక్కేపల్లి గూడూరు, 24ఉమామహేశ్వరపురం గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని రెవెన్యూసమస్యలు పరిష్కరించుకోవాలనికోరారు.

## అంబేద్కర్కు నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**నెల్లూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ నాయకులతో కలిసి.. నగర ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేశానికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ఎంతో విలువైన రాజ్యాంగాన్ని అందించారన్నారు.డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ఆశయాలకు అనుగుణంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగాబడుగు బలహీనవర్గాల ప్రజలకు రాజ్యాధికారంకల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైసిపి నాయకులు యాసద్దని,కరీముల్లా, అలీం, పెంచలయ్య,విద్యార్థివిభాగంనాయకులుశేషసాయి,తదితరులు పాల్గొన్నారు.

# ఈ గుంతలకు మోక్షమెప్పుడు.?

**విశాలాంధ్ర-కొండాపురం :** మండల కేంద్రమైన కొండాపురంలోని స్థానిక వైయస్సార్ విగ్రహం పక్కన గత మూడు నెలల క్రితం కలిగిరి కొండాపురం వెల్లి రహదారులు గుంతలు ఏర్పడ్డాయి ఈ గుంతలనకు గ్రావెల్ తోలాలి అన్న ఆలోచన మండల స్థాయి అధికారులకు పాలకులకు ఆలోచన రాకపోవడం గమనార్హం ఇది ఇలా ఉంటే ఇటీవల కురిసిన వర్షాలకు ఆ గుంతల కాస్త ఎక్కువగా ఏర్పడి వర్షపు నీరు తో నిండిపోయినది ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటే ఎక్కడ పడతామో అని భయాందోళనకు గురవుతున్నారు మండలం నలుమూల నుంచి వచ్చే ద్విచక్ర వాహందారులు సుమారు ఒక 20 30 మంది ఆ గుంతలో పడి వికలాంగులు గా మారుతున్నారని మండల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత మండల స్థాయి అధికారులు చొరవ తీసుకొని ఆ గుంతలకు గ్రావెల్స్ తోలాలని కోరారు.

# సిరి గోల్డ్ బాధితులు సమావేశం

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :**ఆస్తులు విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం లిక్విడేటర్ను నియమించాలని బిజెపి నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు. నెల్లూరు మూలపేట నెక్లెస్ రోడ్ వద్ద సిరిగోల్డ్ బాధితులు సమావేశమై తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ పెద్దలనుకలవాలనినిర్ణయించుకున్నారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల దృష్టికి సిరి గోల్డ్ బాధితుల సమస్యను తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించుకున్నారు సిరి గోల్డ్ ఆగ్రో ఫారం లిమిటెడ్ కంపెనీ ప్రజల వద్ద నుండి డబ్బులు కలెక్ట్ చేసి బోర్డు తిప్పేసింది సిఐడి డిపార్ట్మెంట్ యాజమాన్యంపై కేసులు నమోదు చేసింది ఆస్తులను 11 సంవత్సరాల క్రితం స్వాధీనం చేసుకుంది. సిరిగోల్డ్ ఏజెంట్లుఅప్పుల బాధతో ఇప్పటికి 15 మంది మరణించారు అనేక మంది సొంత ఇల్లు వదిలి బయట ప్రాంతాలలో జీవిస్తున్నారురాష్ట్ర ప్రభుత్వం ఆస్తులను వెలకట్టి బాధితులకు పరిహారం అందించేందుకు లిక్విడేటర్ను అపాయింట్ చేయవలసి ఉంది.రాష్ట్ర ప్రభుత్వం చేత ఆస్తులు విలువ కట్టేందుకు కోటను ప్రభుత్వంలో లిక్విడేటర్ను అపాయింట్ చేయించవలసిందిగా సిరి గోల్డ్ బాధితులు ఈ సమావేశం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సిపిఎంజిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** సిపిఎం నెల్లూరు జిల్లా 25వ మహా సభలో డిసెంబర్ 7 8తేదీల్లోఇందుకూరుపేటలో జరుగుతున్నాయని ఈ మహా సభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపట్ట వలసిన చర్యలపై సమగ్రంగా చర్చించడం జరుగుతుందని సిపిఎం పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మూలం రమేష్ తెలియజేశారు.సిపిఎం నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు టీవీ ప్రసాద్ మాట్లాడుతూ వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు నిలవైన కోవూరు నియోజకవర్గ ఇందుకూరుపేట మండలంలో సిపిఎం పార్టీ మహా సభల సందర్భంగా డిసెంబర్ 7వ తారీకు సాయంత్రం నాలుగు గంటలకు ఎస్ఎస్ కళ్యాణమండపం నుండి షాదీ మందిర్ వరకు భారీ ప్రజా ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతున్నదని తెలియజేశారు ఈ బహిరంగ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర కమిటీ సభ్యులు వితపు బాలసుబ్రమణ్యం సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు ఈ మహాసభలను జయప్రదం పిలుపునిచ్చారు. ఈ సమావేశంలొ మాదల వెంకటేశ్వర్లు, కే.అజయ్కుమార్, జి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మనుబోలులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**విశాలాంధ్ర -మనుబోలు:** మండల కేంద్రమైన మనుబోలు అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం రాయపాటి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ దేశం కోసం ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఆయన కుటుంబాన్ని పణంగా పెట్టారని వివరించారు. బళ్ళాహరి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు దిక్సూచి అంబేద్కర్ అని అన్నారు. ఆయన 68వ వర్ధంతి వేడుకలు జరుపు కుంటున్నామన్నారు. చివరిగా ఆయన పుస్తకం రాస్తూ కన్నుమూయడం జరిగిందని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు.అనంతరం జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## సురి పాండురంగా రెడ్డి కుమార్తె అక్షిత రిసెప్షన్ వేడుకకు హాజరైనఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

**విశాలాంధ్ర-నెల్లూరు:** నెల్లూరు ఆకుతోటలోని పీఎస్ఆర్ కళ్యాణ మండపంలో సురి పాండురంగా రెడ్డి కుమార్తె అక్షిత రిసెప్షన్ వేడుకకు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరైవధూవరులను ఆశీర్వదించిశుభాకాంక్షలుతెలియజేశారు.

## ప్రభుత్వ పథకాలకు పోస్ట్ ఆఫీస్‌లో అకౌంటు తప్పనిసరి కాదు

**విశాలాంధ్ర- నెల్లూరుటౌన్ :** ప్రజలు అవగాహన లోపంతో పోస్ట్ ఆఫీస్ ల వద్ద భారీగా క్యూలైన్లో నిలబడి, కొత్త అకౌంట్ ఓపెన్ చేస్తేనే , ప్రభుత్వ సంక్షేమ పథకాల డబ్బులు పడతాయని ప్రజలు అపోహలో ఉన్నారని బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ అన్నారు. ఏ బ్యాంకులోనైనా అకౌంట్ ఉండవచ్చుని ఆధార్ కి లింక్ చేసిన బ్యాంక్ అకౌంట్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల డబ్బులు పడతాయని, ఒకవేళ బ్యాంక్ అకౌంట్‌కి ఎన్పీసీఐ లింకు కానీ వాళ్ళు వెబ్సైట్లో లింక్ చేసు కోవచ్చని లేకపోతే,బ్యాంక్‌కి వెళ్లి ఎన్పీసీఐ లింక్ చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

## బోగోలులో నేటి నుండి రెవిన్యూ సదస్సులు

**విశాలాంధ్ర-బిట్రగుంట:**భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు లలో అర్జీలు స్వీకరించి భూ రికార్డులను ప్రక్షాళన చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూసదస్సులు బోగోలులో శుక్రవారం నుండి ప్రారంభమవుతున్నట్లు తాసిల్దార్ మలిశెట్టి సురేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సులకు ముందుగా రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాలలో టాం.. టాం.. వేయించిసదస్సులుజరిగే సమయంలో పూర్తిస్థాయి దస్త్రాలతోహాజరుకావాలన్నారు. ఈనెల6తేదీ బిట్రగుంట, 7 కోవూరుపల్లి, 10 బోగోలు, 11 జువ్వలదిన్నె, 12 అల్లిమడుగు, 13 ఎస్వీ పాలెం, 17 మల్లాయపాలెం, 18సాంబశివాపురం, 19 తాళ్లూరు, 20ముంగమూరు, 21జేపీ గూడూరు, 24 ఉమా మహేశ్వరపురం గ్రామాలలో గ్రామసభలు జరుగుతాయన్నారు. గ్రామ సభలకు తాసిల్దార్, మండల రెవెన్యూఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, గ్రామరెవెన్యూ అధికారులు, ఎండోమెంట్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, వక్ఫ్ బోర్డ్,రిజిస్ట్రేషన్ తదితర శాఖల అధికారులు హాజరవుతారన్నారు.

## ఒంటేరు కుటుంబానికి ఎంఎల్ఏ పరామర్శ

**విశాలాంధ్ర-బిట్రగుంట:** బోగోలు మండలం ముంగమూరు మాజీ సర్పంచ్ ఎన్నా బత్తిన వెంకటేశ్వర్లు బావ, ఒంటేరు శ్రీనివాసులురెడ్డి పెద్దకర్మకు కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి గురు వారం హాజరయ్యారు. వంటేరు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియ పరిచారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బోగోలు మండల కన్వీనర్ మాలెపాటి నాగేశ్వ రరావు, కావలిమాజీ ఎయంసిచేర్మేన్ దేవరాలసుబ్రమణ్యం,స్థానిక నాయకులు ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు, మల్లికార్జున,ఎల్లమ్మ తదితరులు ఉన్నారు.

## కాకర్లపాలెం లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం :**కందుకూరు నియోజకవర్గం శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు వలేటివారిపాలెం మండలం చుండి పంచాయతీ కాకర్లపాలెం గ్రామంలో డీలర్ నల్లబోతుల కొండల రావు ఆధ్వర్యంలో శుక్రవారం జోరుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నల్లబోతుల అంకయ్య, డొక్కా రత్తయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8న అఖిలపక్ష సమావేశం విజయవంతం చేయండి.. వెలుగొండ ప్రాజెక్ట్ సాధన కమిటీ

**విశాలాంధ్ర-ఉదయగిరి :** మెట్ట ప్రాంతాలైన కడప నెల్లూరు ప్రకాశం జిల్లాల జీవనాడి అయినా వెలుగొండ ప్రాజెక్ట్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8న వైయస్సార్ కడప జిల్లా కడప పట్టణంలో అఖిల పక్ష సమావేశం విజయవంతం చేయాలని శుక్రవారం దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామంలో వెలగొండ సాధన కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం వెలుగొండ ప్రాజెక్ట్ సాధన కమిటీ నాయకులు డాక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఈ సమావేశానికి రైతులు ప్రజలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. వెలుగొండ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం వారతి గతిన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తి అయితే ఈ ప్రాంతం నుంచి వలసలు ఆగి అన్ని రంగాలలో ఉదయగిరి అభివృద్ధి చెందు తుందన్నారు. సాగునీరు తాగునీరు పుష్కలంగా అందుతాయని తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందుతుం దన్నారు. అఖిలపక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ తులసి రెడ్డి రాయలసీమ సాగునీటి వనరులు పోరాటం వేదిక నాయకులు కడప నారాయణ రెడ్డి రాష్ట్ర జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ జి సుధాకర్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు సాధన ఐక్యవేదిక నాయకులు జిల్లా అభివృద్ధి ప్రధాన కార్యదర్శి షేక్ దస్తగిరి అహ్మద్ రైతు నాయకులు కాకు వెంకటయ్య స్వచ్ఛంద సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు రమణయ్య సామాజిక కార్యకర్తల నాయకులు కాకు వెంగళరావు తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్టు సాధన కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదాల జానకిరాం వర్ధంతి సందర్భంగా అన్నదానం

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** ఆంధ్ర ప్రదేశ్‌లో నదుల అనుసంధానం జరిగితేనే సాగు, త్రాగునీటి కొరత తీరుతుందని నాటి ఆంధ్రసేన అధ్య క్షుడు, గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి స్వర్గీయ మాదాల జానకిరాం రెండు దశాబ్దాల క్రితమే ప్రకటిం చారని ఉదయగిరి నియో జక వర్గంలోని మాదాల అనుచరులు శుక్రవారం ఆయన వర్ధంతి సంద ర్భంగా గుర్తు చేసుకున్నారు. గోదావరి, కృష్ణా, పెన్నానదులు అనుసంధానం చేస్తే ఏటా వందలాది శతకోటి ఘనపుటడుగుల వరద నీరు సంద్రంపాలు కాకుండా కాపాడుకోవచ్చని ఆయన పలు సందర్భాలలో వెల్లడించారని పేర్కొన్నారు. దానివలన రాష్ట్రంలో వెనుకబడివున్న కనిగిరి, ఉదయగిరి, మార్కాపురం, గిద్దలూరు మెట్టప్రాంతాలకు సాగు త్రాగు నీరంది శాశ్వతక్షామ నివారణ సాధ్యమవుతుందని మాదాల ఆశపడేవారన్నారు. ఎలాంటి సాగునీరు అందు బాటులో లేని ఉదయగిరి లాంటి మెట్ట నియోజక వర్గానికి ఎమ్మెల్యే కావడంతో సాగునీరు ఎంత విలువైందో గుర్తించి కృష్ణా జలాల కోసం ఆయన జరిపిన పాదయాత్రలో పలుసభలలో వెల్లడి చేశారన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గోదావరి-పెన్నా నదుల అను సంధాన ప్రక్రియకు నాంది పలికిందని వారు గుర్తుచేశారు. ఇదే జరిగితే రాష్ట్రంలోని పలు జలాశయాలతో పాటు వెలుగొండ , సోమశిల తదితర వర్షాధార ప్రాజెక్టులన్నీ నిత్యం జలకళతో కళకళ లాడుతాయని మాదాల జానకిరాం కలలు గనేవారని ఆయన అభిమానులు ఈసందర్భంగా తోటివారితో తమ అనుభవాలు నెమరువేసు కొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

## తుమ్మల హైమావతమ్మ భూమి సర్వే చేయించి అప్పగిస్తాం : ఆర్డిఓ అనూష

**విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు:** మనుబోలు మండలం వీరంపల్లి కి చెందిన తుమ్మల హైమావతమ్మ తన పొలాన్ని సరిహద్దు దారు ఆక్రమించారని సోమవారం నాడు కలెక్టరేట్ లో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన విషయంపై పలు పత్రికలలో వార్తలు రావడం తో జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా నెల్లూరు ఆర్డీవో అనుషాను ఆదేసించారు. హైమావతమ్మ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలియగానే ఆర్డీవో నెల్లూరు వెంటనే స్పందించి స్థానిక తాసిల్దార్ సర్వేయర్ , సబ్ ఇన్స్పెక్టర్ను ఆ గ్రామానికి పంపి విచారణ చేయించా మన్నారు. ఇద్దరికీ నచ్చ చెప్పి ఆ 50 సెంట్లు భూమిలోకి ఆక్రమణదారుగాని, ఫిర్యాదు దారు గాని వెళ్లకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ భూమి కాల్వ పోరంబోకు కు సంబంధించిన భూమిగా ఉందని, అని భారీ వర్షాల వల్ల ఆ ప్రాంతంలో నీరు ఎక్కువగా ఉండటం వల్ల సర్వే చేయడానికి వీలు కలగడం లేదని ,నీరు తగ్గిన వెంటనే సర్వే చేసి సరిహద్దులు చూపించి భూమిని ఫిర్యాదుదారుకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆ 50 సెంట్లు భూమిలోనికి ఎవరు వెళ్లకుండా చర్యలు తీసుకున్నామన్నారు.ఆ గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు లేవని ,అంతా ప్రశాంతంగా ఉందని ఆర్డీవో అనుషా తెలిపారు.

## బిల్డింగ్ అనుమతులకు అన్ని పత్రాలు సమర్పిస్తే 24 గంటల్లో అనుమతి :మంత్రి పొంగూరు నారాయణ

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** బిల్డింగ్ అనుమతులకు అవసరమైన అన్ని పత్రాలు సమర్పిస్తే కేవలం 24 గంటల్లో పర్మిషన్ ఇచ్చే నూతన విధానాన్ని తీసుకువస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యకలాపాలపై కమాండ్ కంట్రోల్‌లో మంత్రి నారాయణ, కమిషనర్ సూర్య తేజతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిల్డింగ్ అనుమతులకు అవసర మైన అన్ని పత్రాలు సమర్పిస్తే కేవలం 24 గంటల్లో పర్మిషన్ ఇచ్చే నూతన విధానాన్ని త్వరలో తీసుకువస్తున్నామన్నారు. వివిధ లే అవుట్ లలో పార్కుల కోసం కేటాయించిన భూమిని ఖచ్చితంగా పార్కుల కోసమే వినియోగించాలన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ ను ప్రతివారం సమీక్షిస్తున్నామని, నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నగరంలోని పార్కులను సెంట్రల్ లైటింగ్ సిస్టంను అభివృద్ధి చేస్తా మన్నారు. అయితే ప్రజలు కూడా వివిధ రకాల రెవిన్యూ బకా యిలను చెల్లించాలన్నారు. ఇప్పటికే నాలుగు నెలల కాలంలో ఆరున్నర కోట్ల రెవిన్యూ బకాయిలు ప్రజలు చెల్లించారని, వారిని ఆదర్శంగా తీసుకొని మిగతావారు కూడా పెండింగ్లో ఉన్న120 కోట్ల బకాయిలను చెల్లించాలన్నారు. ప్రజలు చెల్లించిన సొమ్మును తిరిగి ప్రజావసరాలకే వినియోగించాలన్నారు. అప్పుడే నగర అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. నెల్లూరు నగరంలో పుట్టి దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన నెల్లూరు వాసులు నగరం లోని అభివృద్ధి చేసిన పార్కులను దత్తత తీసుకుని నిర్వహణ చేపట్టాలని పిలుపు నిచ్చారు. నగరంలోని పశువుల సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక వాహనం కేటాయిస్తున్నామన్నారు. అలాగే వీధి కుక్కల పునరుత్పత్తికి అవకాశం లేకుండా వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గొలగమూడి గిరిజన కాలనీలో బొబ్బేపల్లి

**విశాలాంధ్ర- ముత్తుకూరు :** వెంకటాచలం మండలంలోని గొలగమూడి గిరిజన కాలనీలో జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పర్యటించారు గొలగమూడి పుణ్యక్షేత్రానికి పక్కనే ఉన్న ఆదాల కాలనీ గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో గిరిజన కాలనీలో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేశారు గాని కనీసం సైడ్ కాలువలను నిర్మించడం గాని, సిమెంట్ రోడ్లు కొద్దిగా హైట్ గా వేయడం గానీ చేసిన పరిస్థితి లేదన్నారు. ఈ ఆదాల గిరిజన కాలనీ వర్షాలు వస్తే మూడు అడుగుల లోతు నీళ్లలో కాలనీ ఉండిపోయే పరిస్థితి ,ఆ నీళ్ల వల్ల ఇళ్లల్లోకి విషపూరితమైన పాములు రావడం నీళు తగ్గేంత వరకు కూడా ఇళ్లలోంచి బయటికి పోవాలంటే ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఆ గిరిజన కాలనీకి వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించి కాలనీ వాసులను అడిగి తెలుసు కోవడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో శాసించిన మాజీ మంత్రి మాజీ శాసన సభ్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎక్కడున్నారు సార్ మీడియా సమా వేశాలు పెట్టి మాట్లాడుకోవడం కాదు గ్రామాలలో ప్రజల సమస్యలను కూడా గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు ఏమైనా ఉంటే వచ్చి చూడండి సార్ రెండుసార్లు సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన గుర్తు చేశారు.

## మోటారు బైకులు అపహరించే దొంగ అరెస్టు

**విశాలాంధ్ర - కందుకూరు రూరల్ :**కందుకూరు అంకమ్మ గుడి సమీపాన మెడికల్ షాపు వద్ద ఉంచిన ఏపీ 39 క్యూ బి 8100 నెంబర్ గల హెచ్ఎఫ్ డీలక్స్ హీరో మోటార్ సైకిల్ అపహరణకు గురైనది అని కందుకూరు పట్టణానికి చెందిన పాశం నవీన్ అనే అతని ఫిర్యాదు మేరకు కందుకూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న ఎస్ఐ వి. సాంబశివయ్య వారి సిబ్బంది 6న ఉదయం 10 గంటల 15 నిమిషాల సమయంలో ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన గుంటక మాల్యాద్రి %బా/రా% చిన్న మాల కొండయ్యను అతని ఇంటి దగ్గర అరెస్ట్ చేసి అతని వద్ద నుండి సదరు పాశం నవీన్‌కు సంబంధించిన మోటార్ బైక్ తో పాటు, కందుకూరు పొన్నలూరు హైదరాబాద్ భీమవరం తదితర ప్రాంతాల్లో దొంగలించిన మరో ఐదు బైకులను మొత్తం సుమారు రెండున్నర లక్షల రూపాయలు విలువగల ఆరు మోటార్ బైకులు అతని నుండి స్వాధీనపరచుకొనడమైనది. సదరు ముద్దాయి గుంటక మాల్యా ద్రిని రిమాండ్ నిమిత్తం కందుకూరు కోర్ట్ జడ్జి ముందు హాజరు పరిచారు.

## రుద్రకోట గ్రామ అభివృద్ధికి పాటుబడతా :ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**విశాలాంధ్ర- కావలి రూరల్:**నా రాజకీయ భవిష్యత్తుకు, నా విజ యానికి ఎంతో కృషి చేసిన ఈ గ్రామ ప్రజలకు నేను జీవితాం తం రుణపడి ఉండటమే కాకుండా ఈ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. శు క్రవారం కావలి మండలంలోని రుద్రకోట గ్రామంలో సర్పంచ్ పాలకీర్తి లక్ష్మి అధ్యక్షతన రెవెన్యూ గ్రామ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆర్డీవో వంశీకృష్ణ, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మల్లారెడ్డి, ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ హాజరయ్యారు. ఈ గ్రామ రెవిన్యూ సదస్సుకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యేను సాధారంగా ఆహ్వానించి ఘనం గా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ నా రాజకీయ భవిష్యత్తుకు, నా అఖండ విజయానికి ఈ గ్రామ ప్రజలు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ గ్రామ ప్రజల కృషి ఫలితమే నాకు అఖండ విజయం లభించిందన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని నా విజయం కోసం ఈ గ్రామ ప్రజలు ఎంతో కృషి చేశారని తెలిపారు. అలాంటి గ్రామ ప్రజల కోసం, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని భరోసానిచ్చారు. అదేవిధంగా ఈ రెవెన్యూ సదస్సులో మీ పొలాలకు సంబంధించిన డాక్యుమెంట్లు లేకపోతే ఈ సదస్సులు ద్వారా పరిష్కరించు కోవ డానికి అనువుగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారానే ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు చెందిన భూ సమస్యలు ఏమైనాఉంటే ఈ వేదికలో పరిష్కరించుకోవాలని కోరా రు. గత ప్రభుత్వం వలన ఈ గ్రామ ప్రజలు ఎంతో నష్టపోవటం జరిగిందన్నారు. వారి అరాచక పాలన వలన ఈ గ్రామం అభివృద్ధి చెందక పోవడానికి ఒక కారణంగా మిగిలిందన్నారు. రౌడీయిజం చేస్తూ అక్రమాలు భూ దందాలు చేసి గత ప్రభుత్వం ప్రజలను ఎంతో ఇబ్బంది పెట్టిన విషయం అందరికీ తెలిసిన విషయమ న్నారు. అలాంటి రౌడీయిజం చేసిన గత ప్రభుత్వ పాలకులకు ఈ రుద్రకోట గ్రామ ప్రజలు సరైన బుద్ధి చెప్పారని అన్నారు. నా విజయానికి పాటుపడిన ఈ గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు నాయుడు రామ్ ప్రసాదు, గ్రామ టిడిపి నాయకులు మల్లికార్జున టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.